క్లుప్తంగా

పేదలకు నిత్యావసర సరకుల పంపిణీ



కె.కోటపాడు రామాలయంలో నిత్యావసర సరకులు అందజేస్తున్న నారాయణపాత్రుడు

కె.కోటపాడు : సత్యసాయిబాబా చూపిన సేవా మార్గంలో పేదలకు తోచిన రీతిలో సేవా కార్యక్రమాలను ప్రతి బాబా భక్తుడు నిర్వహించాలని స్థానిక సత్యసాయి సేవా సమితి కన్వీనర్ బండారు నారాయణపాత్రుడు అన్నారు. స్థానిక రామాలయంలో పేదలకు బియ్యం, పప్పు దినుసులు, బెల్లం తదితర నిత్యావసర సరకుల కిట్‌లను పంపిణీ చేశారు. అనంతరం మాట్లాడుతూ వీటిని ప్రతినెలా అందించనున్నట్లు చెప్పారు. బండారు రామలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

నేడు దండుముత్యాలమ్మ తీర్థం



దండు ముత్యాలమ్మ అమ్మవారు

కె.కోటపాడు : మండలంలోని గొండుపాలెంలో గురువారం దండుముత్యాలమ్మ తీర్థమహోత్సవాన్ని నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా జిల్లా స్థాయి గుర్రాల పరుగు పందాలు నిర్వహించనున్నట్టు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.

మేలుకొలుపు బృందానికి సన్మానం



విశ్రాంత్ర బ్యాంకు ఉద్యోగి రామునాయుడు దంపతులను సత్కరిస్తున్న జోగినాయుడు

నాతవరం: సంప్రదాయాలను చాటేలా భక్తిభావంతో మేలుకొలుపులు నిర్వహించడం ఆనందదాయకమని మాజీ కల్చరల్ కమిషన్ స్టేట్ క్రియేటివ్ హెడ్ ఎల్.జోగినాయుడు అన్నారు. మండలంలో చెర్లోపాలెంలో మేలుకొలుపు భజనలు చేసిన భక్తులను, రామకోటి పూర్తి చేసిన విశ్రాంతబ్యాంకు ఉద్యోగి లోకారపు రామునాయుడు దంపతులను రామాలయం వద్ద ఆయన ఘనంగా సత్కరించారు. అనంతరం గ్రామంలో ఏర్పాటు చేసిన ముగ్గుల పోటీలు, భజనలను తిలకించారు. ఈసందర్భంగా జోగినాయుడు మాట్లాడుతూ భజన భక్తులు నెల రోజుల పాటు సీతారాముల విగ్రహాలను పల్లకీలో ఊరేగించి, మేలుకొలుపు నిర్వహించడం సంతోషంగా ఉందన్నారు. ఇలాంటి కార్యక్రమాలు ప్రతి ఏటా చేసేందుకు భజన బృందం సభ్యులు ముందుకు రావాలని తెలిపారు. ఈకార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ సభ్యుడు నానిబాబు, మేలుకొలుపు కార్యక్రమం నిర్వాహకుడు చంటి తదితరులు పాల్గొన్నారు.

గడ్డివామి దగ్ధం



తారువలో దగ్ధమైన గడ్డివాము

దేవరాపల్లి: మండలంలోని తారువలో బుధవారం జరిగిన అగ్ని ప్రమాదంలో గడ్డి వాము దగ్ధమైంది. గ్రామానికి చెందిన బూడి మర్లత ల్లినాయుడు కల్లంలో ఈ ప్రమాదం జరిగింది. మర్లమాంబ తీర్థం జరుగుతుండడంతో అక్కడే ఉన్న స్థానికులు వెంటనే మంటలను ఆర్పేందుకు యత్నించారు. ఈ లోగా చోడవరం అగ్నిమాపక శకటం సిబ్బంది చేరుకొని మంటలను పూర్తిగా అదుపు చేశారు.

16 మంది పేకాటరాయుళ్ల అరెస్ట్

రాంబిల్లి(యలమంచిలి): పేకాట ఆడుతున్న 16 మందిని అరెస్టు చేసినట్లు రాంబిల్లి ఎస్‌ఐ నాగేంద్ర సోమవారం రాత్రి తెలిపారు. ఎస్‌ఐ తెలిపిన వివరాలిలా ఉన్నాయి. రాంబిల్లి మండలంలో దిమిలి, మామిడివాడ, వెల్చూరు గ్రామాల్లో గుట్టుచప్పుడు కాకుండా నిర్వహిస్తున్న పేకాట శిబిరాలపై పోలీసులు దాడి చేశారు. ఆయా గ్రామాల్లో 16 మందిని అరెస్ట్ చేసి, వారి నుంచి రూ.10 వేలు నగదును స్వాధీనం చేసుకున్నట్లు ఎస్‌ఐ తెలిపారు.

ఊరంతా కేరింత

- మిన్నంటిన సంక్రాంతి సంబరాలు
- సందడిగా పల్లెలు

సంక్రాంతి సంబరాలు అంబరాన్ని తాకాయి. ఆనందోత్సాహాల మధ్య పండగను జరుపుకొన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన ముగ్గులు, ఆటల పోటీల్లో జనం ఉత్సాహంగా పాల్గొన్నారు. పల్లెల్లో తీర్థాలు ఘనంగా నిర్వహించారు. చిన్నాపెద్ద అనే తేడాలేకుండా అందరూ ఉత్సాహంగా ఉత్సవాల్లో పాల్గొన్నారు.



పాకలపాడులో అయ్యప్ప విగ్రహాన్ని ఊరేగిస్తున్న భక్తులు

కె.కోటపాడు : మండలంలోని పాచిలవానిపాలెంలో సంక్రాంతి పండగ సందర్భంగా పాచిల వారి దేవుడి మందిరం వద్ద మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. విజేతలకు వైస్ ఎంపీపీ రొంగలి సూర్యనారాయణ చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. పైడంపేటలో శ్రీరామ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో విశాఖపట్నానికి చెందిన చిన్న పిల్లల వైద్యుడు ఆర్.అచ్చంనాయుడు మహిళలకు ముగ్గుల పోటీలను నిర్వహించారు. విజేతలకు వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి దాట్ల శివాజీరాజు చేతుల మీదుగా బహుమతులను అందించారు. గుల్లేపల్లి సర్పంచ్ బండారు దేముళ్ళు, రొంగలి రమేష్ పాల్గొన్నారు.

చీడికాడ: మండలంలోని సంక్రాంతి సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అర్జునగిరి శ్రీదేవి,భూదేవి సమేత స్వయంభూ శ్రీ వరాహలక్ష్మీ నృసింహస్వామి దేవాలయంలో తీర్థమహోత్సవాన్ని వైభవంగా జరిపారు. పెద్ద ఎత్తున భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. నగర సంకీర్తన నిర్వహించి, స్వామికి ప్రత్యేక అభిషేకాలు చేసినట్టు ఆలయ ప్రధాన అర్చకులు పానంగపల్లి శ్రీనివాసాచార్యులు తెలిపారు.

గొలుగొండ: మండలంలో అన్ని గ్రామాల్లో సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించారు. సంక్రాంతి సందర్భంగా పాకలపాడులో మంగళవారం స్వామి అయ్యప్ప భజన బృందం సభ్యులు అయ్యప్ప విగ్రహాన్ని ఘనంగా ఊరేగించారు. కనుమ సందర్భంగా గొలుగొండ, జోగుంపేటలలో తీర్థమహోత్సవాలను నిర్వహించారు. రామాలయాల వద్ద భక్తిశ్రద్ధలతో భజనలు చేశారు.

రోలుగుంట: మండల ప్రజలు సంక్రాంతి సంబరాలు ఘనంగా జరుపుకొన్నారు. కొవ్వూరులో నిర్వహించిన ముగ్గుల పోటీల్లో విజేతలకు ఎంపీపీ యర్రంశెట్టి శ్రీనివాసరావు, సర్పంచ్ కాంతమ్మ బహుమతులు అందజేశారు. రాజన్నపేటలో కిమిడి శివాలక్ష్మి, గ్రామస్తులతో సహకారంతో ముగ్గుల పోటీలు నిర్వహించి, విజేతలకు బహుమతులు అందజేశారు. కొండపాలెంలో బుధవారం ముగ్గుల పోటీలు నిర్వహించి, విజేతలకు బహుమతులు అందజేశారు.

మాడుగుల రూరల్ : సంక్రాంతి సంబరాలను మండలంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేజే పురంలో ముత్యామాంబ పండగను బుధవారం ఘనంగా జరిపారు. ఉదయం నుంచి భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు. వి.వి.అగ్రహారంలో సంక్రాంతి సంబరాల సందర్భంగా బుధవారం స్థానిక వీరాంజనేయ యూత్ సభ్యుల ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో మహిళలు ఉత్సాహంగా పాల్గున్నారు. విజేతలకు నిర్వాహకులు బహుమతులు అందజేశారు.

మాడుగుల: కనుమ పండగ సందర్భంగా మండలంలోని పలు గ్రామాల్లో బుధవారం పశువులకు పూజలు నిర్వహించారు. అనంతం స్థానిక వేంకటేశ్వర స్వామి ఆలయంలో ఆలయ ప్రధాన అర్చకులు శ్రీనివాస్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు, అభిషేకాలు జరిపారు.

మాకవరపాలెం: మండలంలో సంక్రాంతి సంబరాలు వేడుకగా జరిగాయి. ఈ సందర్భంగా నిర్వహించిన ముగ్గులు,ఆటలు,డ్యాన్స్ పోటీల్లో మహిళలు, యువతీ యువకులు, చిన్నారులు ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు. మాకవరపాలెం, శెట్టిపాలెం, చామంతిపురం, పైడిపాల, నారాయణరాజుపేట తదితర గ్రామాల్లో ముగ్గులు, కోకో, కబడ్డీ పోటీలు నిర్వహించారు.



కొవ్వూరులో ముగ్గుల పోటీల విజేతలకు బహుమతులు అందజేస్తున్న ఎంపీపీ శ్రీనివాసరావు, సర్పంచ్ కాంతమ్మ



గొలుగొండలో కోలాటం ఆడుతున్న మహిళలు



పాచిలవానిపాలెంలో విజేతకు బహుమతి అందిస్తున్న వైస్ ఎంపీపీ రొంగలి సూర్యనారాయణ



పైడంపేటలో బహుమతుల ప్రదాన కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి శివాజీరాజు



పైడంపేటలో ముగ్గును పరిశీలిస్తున్న అచ్చంనాయుడు



మాకవరపాలెంలో పూజల్లో పాల్గొన్న స్థానికులు



కొండపాలెంలో ముగ్గులు వేస్తున్న మహిళలు



కేజే పురంలో గోమాతకు పూజ చేస్తున్న భక్తులు



వి.వి.అగ్రహారంలో ముగ్గులు వేస్తున్న మహిళలు



మాడుగుల వేంకటేశ్వరాలయంలో దీపారాధన చేస్తున్న మహిళలు

ఉత్సాహంగా గుర్రపుస్వారీ పోటీలు



సోమలింగపాలెంలో గుర్రపు స్వారీని ఆసక్తిగా చూస్తున్న జనం

యలమంచిలి రూరల్: సోమలింగపాలెంలో బుధవారం రాజరాజేశ్వరీ సోమేశ్వరస్వామి తీర్థ మహోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. ఇందులో భాగంగా గుర్రపు స్వారీ పోటీలు ఉత్సాహంగా జరిగాయి. గ్రామ శివార్లలో పంట పొలాల్లో ఉమ్మడి జిల్లాతో పాటు చుట్టు పక్కల జిల్లాల నుంచి వచ్చిన 15 గుర్రాలను శిక్షణ పొందిన యువకులు స్వారీ చేస్తూ పరుగులు పెట్టించారు. గుర్రపు పరుగు పందేలను చూసేందుకు భారీగా యువకులు చుట్టు పక్కల గ్రామాల నుంచి తరలివచ్చారు. మొదటి బహుమతి దక్కించుకున్న యల్లపు జగదీష్‌తో పాటు ద్వితీయ, తృతీయ విజేతలకు ఎమ్మెల్యే సుందరపు విజయ్‌కుమార్ బహుమతులు అందజేశారు. మహిళల కోలాట ప్రదర్శనలు, భజనలు, సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు కర్రి ఝాన్సీ, యల్లపు గోపీ, కర్రి స్వామి, పాలమరశెట్టి విశ్వేశ్వ్రావు, పిల్లా రమేష్ పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో ఉరుసు ఉత్సవం

నక్కపల్లి: మండలంలో రామకృష్ణాపురంలో బుధవారం ఖ్వాజా గరీబ్ నవాజ్ ఉరుసు ఉత్సవం ఘనంగా జరిగింది. గ్రామ జమాత్ కమిటీ ఆధ్వర్యంలో ఖ్వాజా గరీబ్ నవాజ్ నిషానీ ఏర్పాటు చేశారు. ఈ నేపథ్యంలో ఉరుసు ఉత్సవాన్ని తొలిసారిగా నిర్వహించారు. ఇందులో భాగంగా ఉదయం దివ్య ఖురాన్ పఠనం, ఖ్వాజా గరీబ్ నవాజ్ సందల్ (చందన) ఊరేగింపు చేశారు. ఈ సందర్భంగా పలువురు మత గురువులు మాట్లాడుతూ ఖ్వాజా గరీబ్ నవాజ్ సూచించిన మార్గాన్ని అనుసరించి, ఆయన జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలని కోరారు. ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి, గరీబ్ నవాజ్ వారి జెండాను ఆవిష్కరించారు. ప్రసాదాన్ని పంపిణీ చేశారు. విందు భోజనం ఏర్పాటు చేశారు. ఉత్సవంలో హైదర్‌అలి సింకా, కొప్పిశెట్టి వెంకటేష్, మున్సీసా, ఎస్‌కే కాలేషా, అధిక సంఖ్యలో ముస్లింలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

వైభవంగా తీర్థాలు



తారువలో కబడ్డీ క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న మాజీ డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు

పలు గ్రామాల్లో తీర్థాలను ఘనంగా నిర్వహించారు. ఆలయాలు జనంతో కిక్కిరిసిపోయాయి. ఈ సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.

చోడవరం: స్థానిక స్వయంభూ గౌరీశ్వరస్వామి, కేశవ స్వామి ఆలయాల వద్ద తీర్థాలు ఘనంగా జరిగాయి. రంగుల రాట్నాలు, పంచదార చిలుకలు, నోరూరించే ఖర్జూరం అమ్మకాలతో పాటు వివిధ సాంస్కృతిక కార్యక్రమాలతో ఎంతో సందడిగా సాగాయి. ప్రఖ్యాత గాంచిన మూడు నదుల సంగమం అయిన ముద్దుర్తి సంగమేశ్వర స్వామి ఆలయం వద్ద జరిగిన తీర్థాన్ని చూసేందుకు వందలాది మంది తరలివచ్చారు. స్వామివారిని దర్శించుకునేందుకు పెద్దసంఖ్యలో భక్తులు రావడంతో ఆలయ ప్రాంగణమంతా కిక్కిరిసిపోయింది. లక్కవరంలో జరిగిన తీర్థంలో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. అన్ని దేవాలయాల వద్ద స్వామివారికి తోడపెద్దుతో సేవ చేశారు. పలు గ్రామాల్లో నిర్వహించిన ముగ్గుల పోటీల్లో మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

సత్యవరంలో

మాడుగుల: మండలంలోని సత్యవరంలో బుధవారం అత్యంత వైభవంగా రాములవారి తీర్థం జరిగింది. ఈ సందర్భంగా గ్రామస్తులు స్వామివారిని దర్శించుకుని, పూజలు నిర్వహించారు.

ఘనంగా మర్లమాంబ తీర్థం

దేవరాపల్లి: మండలంలోని తారువలో మర్లమాంబ అమ్మవారి తీర్థ మహోత్సవం బుధవారం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా తెల్లవారజాము నుంచి పెద్ద సంఖ్యలో ప్రజలు అమ్మవారిని దర్శించుకున్నారు. మాజీ ఉప ముఖ్యమంత్రి, వైఎస్సార్‌సీపీ అనకాపల్లి జిల్లా అధ్యక్షుడు బూడి ముత్యాలనాయుడు అమ్మవారిని దర్శించుకుని పూజలు చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన జిల్లా స్థాయి కబడ్డీ పోటీలను ఆయన ప్రారంభించారు. ముందుగా క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. అనంతరం నిర్వహించిన ముగ్గుల పోటీల్లో విజేతలకు మాజీ డిప్యూటీ సీఎం బూడి చేతులు బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా పలు సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు.

మాకవరపాలెం: మండలంలోని పలు గ్రామాల్లో బుధవారం తీర్థాలను ఘనంగా నిర్వహించారు. రామన్నపాలెం, పెద్దమిల్లు జంక్షన్‌లోని వామలింగేశ్వరస్వామి ఆలయం వద్ద, జి.నగరం, బి.ఎస్.పేట గ్రామాల్లో తీర్థాలు జరిగాయి. అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.



ముద్దుర్తిలో సంగమేశ్వరస్వామి ఆలయం వద్ద తోడపెద్దుతో సేవ చేస్తున్న భక్తులు



కనుమ పండగ సందర్భంగా నిర్వహించిన పోటీల్లో ముగ్గులు వేస్తున్న మహిళలు



తారువలో ముగ్గుల పోటీల విజేతకు బహుమతి అందజేస్తున్న మాజీ డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు



చోడవరం స్వయంభూ గౌరీశ్వరస్వామి ఆలయం వద్ద జరిగిన తీర్థం



సంక్రాంతినాడు తోడపెద్దుకు పూజలు చేస్తున్న మహిళలు



ఎ.కోడూరులో మల్లికార్జున స్వామికి పూజలను నిర్వహిస్తున్న అచ్చింనాయుడు

వైభవంగా మల్లికార్జున స్వామి తీర్థమహోత్సవం

కె.కోటపాడు : మండలంలోని ఎ.కోడూరులో కనుమ పండగను పురస్కరించుకుని బుధవారం మల్లికార్జున స్వామి తీర్థమహోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. ఆలయంలో గ్రామస్తులతో పాటు పరిసర గ్రామాలకు చెందిన భక్తులు పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా స్థాయి ఎడ్ల పరుగు పందాలను నిర్వహించి, విజేతలకు బహుమతులు అందజేశారు. ఆలయానికి పుష్పాలంకరణను డేన్ ఫౌండేషన్ చైర్మన్ దొగ్గ అచ్చింనాయుడు నిర్వహించారు.

భక్తిశ్రద్ధలతో పరదేశమ్మ తీర్థం

మాడుగుల రూరల్ : మండలంలోని కేజే పురంలో గ్రామ దేవత పరదేశమ్మ తీర్థాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఉదయం అమ్మవారికి ప్రత్యేక పూజలు జరిపారు. మధ్యాహ్నం నిర్వహించిన జిల్లా స్థాయి ఎడ్ల పరుగు ప్రదర్శన అందర్నీ ఆకట్టుకుంది. మాజీ ప్రభుత్వ విప్, మాజీ శాసనసభ్యుడు కరణం ధర్మశ్రీ, ఎంపీటీసీ భీశెట్టి శ్రీనివాసరావు, మాజీ పీఏసీఎస్ అధ్యక్షుడు కాళ్ళ రాము తదితరులు పాల్గొన్నారు.



కేజే పురంలో జిల్లాస్థాయి పోటీలో దౌడు తీస్తున్న ఎడ్లు

వైభవంగా మకరజ్యోతి సంబరాలు



సినీ నటుడు గిరిశంకర్‌ను సన్మానిస్తున్న స్పీకర్ అయ్యన్నపాత్రుడు



స్వామి వారి రథయాత్రలో పాల్గొన్న స్పీకర్ అయ్యన్నపాత్రుడు, భక్తులు

నర్సీపట్నం: స్వామి అయ్యప్ప సేవాసంఘ ఆధ్వర్యంలో నిర్వహించిన మకరజ్యోతి మహోత్సవాలు అంబరాన్ని తాకాయి. మకరజ్యోతి మహోత్సవాల్లో భాగంగా ఎన్టీఆర్ మినీస్టేడియంలో నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు విశేషంగా ఆకట్టుకున్నాయి.

స్వామివారి రథయాత్రలో స్పీకర్ సీహెచ్.అయ్యన్నపాత్రుడు, పద్మావతి, తనయుడు రాజేష్ దంపతులు పాల్గొన్నారు. ఈ ఉత్సవాల్లో సినిమా, టీవీ నటుడు ఆర్.గిరిశంకర్, రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత సాయి, స్కేటింగ్ చాంపియన్ పి.చైత్ర దీపిక, సింగర్ డి.ధీరజ్, రోలర్ స్కేటింగ్ నేషనల్ మెడలిస్ట్ ఎస్.శంకర్, సీఎంఆర్ అధినేత మావూరి వెంకటరమణను స్పీకర్ ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా స్పీకర్ మాట్లాడుతూ సీఎంఆర్ అధినేత నర్సీపట్నం అభివృద్ధికి చేయూతనందిస్తున్నారన్నారు. పల్సర్‌బైక్ ఝాన్సీ, బాలు డ్యాన్స్ ట్రూపు వారు డాన్స్‌లతో అలరించారు. సింగర్ ధీరజ్ తన గానంతో ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేశారు.

సంక్రాంతి పండగ పర్వదినాన్ని పురస్కరించుకుని స్వామి అయ్యప్ప ఆలయంలో ఉదయం నుంచి స్వామి వారికి విశేషపూజలు జరిపారు. సాయంత్రం కోలాటాల మధ్య స్వామి వారి రథయాత్ర అత్యంతవైభవంగా జరిగింది. భారీ ఎత్తున బాణసంచా కాల్చారు. ఈ ఉత్సవాలను తిలకించేందుకు అధిక సంఖ్యలో వైభవంగా మకరజ్యోతి సంబరాలు తరలివచ్చారు.

బ్లడ్ గ్రూపు తెలుసుకోవడం అవసరం

నాతవరం: ప్రతి ఒక్కరూ బ్లడ్ గ్రూపు తెలుసుకోవడం చాలా అవసరమని పెదగొలుగొండపేట సర్పంచ్, వైఎస్సార్‌సీపీ పంచాయతీరాజ్ విభాగం మండల శాఖ అధ్యక్షుడు మిరపల వెంకటరమణ అన్నారు. మంగళవారం సంక్రాంతి సంబరాల్లో భాగంగా హరితస ఫౌండేషన్, గ్లోబల్ వెల్ఫేర్ ట్రస్టు సంయుక్తంగా గ్రామపెద్ద దొంప చిట్టిబాబు ఆధ్వర్యంలో ఉచిత బ్లడ్ క్యాంపు నిర్వహించారు. ఈసందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ చాలా మందికి బ్లడ్ గ్రూపు తెలియకపోవడంతో ప్రాణాపాయ స్థితిలో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. ఎవరికైనా రక్తం దానం చేయాలన్న, రక్తం పొందాలన్న బ్లడ్ గ్రూపు తెలుసుకోవడం చాలా అవసరమన్నారు. ఈశిబిరంలో సుమారు 300 మందికి రక్తపరీక్షలు చేసి, బ్లడ్ గ్రూపు సర్టిపికెట్లను సర్పంచ్ వెంకటరమణ, నిర్వహకులు చిట్టిబాబు, గ్రామపెద్దలు సమక్షంలో అందజేశారు. ఈకార్యక్రమంలో విశ్రాంతి ఉద్యోగి చిటికిల నాగేశ్వరరావు, గ్రామపెద్దలు కొరుప్రోలు బాబ్జీ, చిటికిల ప్రసన్న ట్రస్టు సభ్యులు భీమిరెడ్డి నానాజీ, పైల లోవ, పి.రాజేశ్వరరావు, అంకంరెడ్డి నాయుడు, పైల లోకేష్ తదితరులు పాల్గొన్నారు.



బ్లడ్ గ్రూపు సర్టిపికెట్లు అందజేస్తున్న సర్పంచ్ మిరపల వెంకటరమణ

వైద్య, రక్త దాన శిబిరానికి విశేష స్పందన

దేవరాపల్లి: కాశీపురంలో స్ఫూర్తి ఫౌండేషన్, న్యూరో పిజీషియన్ బొడ్డు దేముడుబాబు ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన మెగా వైద్య,రక్త దాన శిబిరానికి విశేష స్పందన లభించింది. స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన వైద్య శిబిరంలో 350 మందికి బొడ్డు దేముడు బాబు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేశారు. 322 మందికి బీపీ,సుగర్ పరీక్షలను నిర్వహించారు. ఎన్టీఆర్ బ్లడ్ బ్యాంక్ సహకారంతో నిర్వహించిన రక్తదాన శిబిరంలో 50 మంది రక్తదానం చేశారు.



కాశీపురంలో రక్తదానం చేస్తున్న దాతలతో బొడ్డు దేముడుబాబు, స్ఫూర్తి ఫౌండేషన్ సభ్యులు

ప్రతి ఒక్కరికీ సేవా భావం ఉండాలి

కోటవురట్ల: ప్రతి ఒక్కరికీ సేవా గుణం ఉండాలని జెడ్పీటీసీ సిద్దాబత్తుల ఉమాదేవి తెలిపారు. సంక్రాంతి పండగను పురస్కరించుకుని విశాఖకు చెందిన లలిత ప్లాస్టిక్స్ అధినేత శాంతిలాల్, లలిత దంపతులు కైలాసపట్నంలో 30 మంది నిరుపేదలకు నిత్యావసర సరకులు అందజేశారు. జెడ్పీటీసీ మాట్లాడుతూ శ్రీమరిడిమాంబ వర్తక సేవా సంఘం అధ్యక్షుడు తుమ్మలపల్లి ఆంజనేయులు ప్రోత్సాహంతో శాంతిలాల్ సేవా కార్యక్రమాలకు కోటవురట్ల మండలాన్ని ఎంపిక చేసుకోవడం అభినందనీయమన్నారు.